నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310339

WANTED REPORTERS

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373
NT-318380-All

PLOT FOR SALE



★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03.
NT-1932-All

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677


# నిర్మల్‌కు మహర్దశ..

- రూ.50 కోట్లు మంజూరు
- వార్డుల్లో తీరనున్న సమస్యలు
- సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర పనులకు కేటాయింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ వాసులు




నిర్మల్ మున్సిపల్ కార్యాలయం

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 30 : నిర్మల్ పట్టణ అభివృద్ధికి మహర్దశ పట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ పథకం ద్వారా నిర్మల్ బల్దియాకు రూ.50 కోట్ల నిధులు ఇటీవల విడుదల చేసింది. ఈ నిధులతో పట్టణంలోని 42 వార్డుల్లో మౌలిక వసతులను తీర్చేందుకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కృషి చేస్తున్నారు. వార్డులను అభివృద్ధి చేసేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని చేపట్టాల్సిన పనుల నివేదికలను సైతం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పట్టణంలోని 42 వార్డులను మూడు కేటగిరీలుగా విభజించి, వీటిలో స్లమ్ ఏరియాలు, పూర్తిగా అభివృద్ధి అయిన వార్డులు, అభివృద్ధి కావాల్సిన వార్డులను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఇందులో స్లమ్ ఏరియాలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు, మట్టి రోడ్లు, కమ్యూనిటీ హాల్‌లు, ఇతర అభివృద్ధి పనులను గుర్తించారు. ఒక్కో వార్డు సమస్యలను దృష్టిలో పెట్టుకొని రూ.80 లక్షలు, రూ.50 లక్షలు, రూ.30 లక్షలను కేటాయించి అభివృద్ధి పర్చనున్నారు.

### పట్టణ అభివృద్ధి పనులు ఇవే...

42 వార్డుల్లో రూ.9.80 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రూ.5 కోట్లతో నూతన పురపాలక సంఘ భవనం, రూ.4 కోట్లతో ఎన్టీఆర్ స్టేడియంలో గల ఇండోర్ స్టేడియం, మల్టీపర్పస్ హాల్, రూ.2 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ (ధర్మసాగర్ చెరువు) మురుగు నీటి శుద్ధీకరణ, రూ.3 కోట్లతో ధర్మసాగర్- మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, రూ.1.50 కోట్లతో కట్ట విస్తరణ, రూ.2 కోట్లతో ఇబ్రహీం చెరువుకట్ట విస్తరణ, రూ.2.50 కోట్లతో పాత ఎమ్మార్వో కార్యాలయం వెనుక పార్కు అభివృద్ధి, ఇతర చెరువుల అభివృద్ధి, బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సైక్లింగ్ ట్రాక్, సామాజిక భవనాలు, శ్మశాన వాటికలు, ఇతర అభివృద్ధి పనులకు నిధులను కేటాయించనున్నారు.

### ఇప్పటికే వందల కోట్లతో పూర్తయిన పనులు

నిర్మల్‌లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సహకారంతో టీయూటీఎఫ్ఐడీసీ పథకం ద్వారా వందల కోట్ల నిధులతో పట్టణాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేశారు. పుట్‌పాత్‌ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, హైమాస్ట్ లైట్లు, ఆర్చ్‌లు, ఫౌంటెన్లు, డివైడర్లు, భారీ జాతీయ జెండాతో పాటు ఇలా అనేక పనులను పూర్తి చేసి పట్టణాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చారు.

### త్వరలో మరింత అభివృద్ధి పనులు..

టీయూఎఫ్ఐడీసీ ద్వారా మంజూరైన రూ.50 కోట్ల నిధులకు సంబంధించి పనుల నిర్వహణ కోసం టెండర్లకు పంపించారు. టెండరు ప్రక్రియ పూర్తి కాగానే మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ప్రజాప్రతినిధులు, అధికారులు వార్డుల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నారు. పట్టణానికి రూ.50 కోట్లు మంజూరు కావడంతో కాలనీల్లో ఇక అభివృద్ధి పనులు జరగనుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### మంత్రి సహకారంతోనే నిధులు మంజూరు



మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సహకారంతోనే నిర్మల్ మున్సిపాల్టీకి రూ.50 కోట్ల నిధులు వచ్చాయి. పట్టణ అభివృద్ధితో పాటు 42 వార్డుల అభివృద్ధి కూడా ఎంతో ముఖ్యమని గ్రహించి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌తో చర్చించి నిధుల మంజూరుకు కృషి చేశారు. ఇప్పటికే మంత్రి సహకారంతో పట్టణంలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కాగా...వార్డుల అభివృద్ధికి ఈ నిధులు ఎంతో దోహదం చేయనున్నాయి.

-అఖిల్ రెబల్, నిర్మల్

### మైనార్టీ వార్డులకు మహర్దశ..



నిర్మల్ పట్టణంలో రూ.50 కోట్ల నిధులతో మైనార్టీ వాడలకు మహర్దశ పట్టనుంది. స్లమ్ ఏరియాలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు శాశ్వతంగా దూరం కానున్నాయి.అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరగనుండడంతో పట్టణ ప్రజల ఇబ్బందులు దూరం కానున్నాయి.

-రిజ్వాన్, నిర్మల్



శాంతినగర్- సోఫినర్ వరకు వేయాల్సిన బీటీ రోడ్డు

# ఎంపీ ఎదుటే ప్రొటోకాల్ రగడ

- బీజేపీ నాయకుల మధ్య బయటపడిన విభేదాలు



వాగ్వాదానికి దిగిన బీజేపీ నాయకులు

భైంసా, సెప్టెంబర్ 30 : నిర్మల్ జిల్లా భైంసాలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎంపీ సోయం బాపురావు ఎదుటే స్థానిక నాయకులు శనివారం ప్రొటోకాల్ విషయమై వాగ్వాదానికి దిగారు. ఇప్పటికే పార్టీలో అంతర్గత విభేదాలపై ఊహాగానాలు ఉండగా, ఎంపీ ఎదుటే వాదులాటకు దిగడంతో తేటతెల్లమైంది. దీనికి తోడు పార్టీ కార్యాలయం ప్రారంభ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు రమాదేవి గైర్హాజరు కావడం గమనార్హం. భైంసాలో పార్టీ కార్యాలయం ప్రారంభం అనంతరం ఎంపీ సోయం బాపురావు విలేకరుల సమావేశం నిర్వహించారు. దీంతో వేదికపై ఎంపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామరావు పటేల్, మోహన్ రావు పటేల్, రవి పాండే, నగర్ నారాయణ రెడ్డి, కౌన్సిలర్ అనితా సూత్రావేతో పాటు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాజీరావు కూర్చోగా అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, తదితరులు ఎందుకు కూర్చున్నావని నిలదీయడంతో వాగ్వాదం జరిగింది. తాను ఓబీసీ మోర్చా సభ్యుడని ప్రొటోకాల్ ఇవ్వారా.. అని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న ఎంపీ పట్టించుకోకపోవడం గమనార్హం. దీంతో కార్యక్రమం హడావుడిగా ముగించి వెళ్లిపోయారు.

### దరఖాస్తుల స్వీకరణ

నిర్మల్ చైన్‌గేట్, సెప్టెంబర్30: నిర్మల్ జిల్లాలోని వైద్య విధాన పరిషత్ దవాఖానల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ దేవేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గైనకాలజిస్ట్-2, అనస్తేటిస్ట్-3, పిడియాట్రిషన్-1, సివిల్ అసిస్టెంట్ సర్జన్(ఎంబీబీఎస్-4) పోస్టులు కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# ఆశ్రమోన్నత పాఠశాల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్

భైంసా, సెప్టెంబర్, 30 : నిర్మల్ జిల్లా భైంసాలోని ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాలను శనివారం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం పరిసరాలు, వంటగదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం ప్రతి వారం లఘు పరీక్షలు పెట్టి వార్షిక పరీక్షలకు సంసిద్ధులను చేయాలని సూచించారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ మంజుల, ఉపాధ్యాయులు ఉన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

ఎదులాపురం, సెప్టెంబర్ 30 : జిల్లాలోని అల్పసంఖ్యాక వర్గాల నిరుద్యోగులకు ఎస్‌బీఐ బ్యాంకు ప్రొబేషనరీ ఆఫీసర్ పరీక్ష శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాథోడ్ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్, మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్‌కు చెందిన అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 100 మంది అభ్యర్థులకు 30 రోజుల పాటు శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అక్టోబర్ 7లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 0873 2356087, 9440332859 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

### ఆటో బోల్తాపడి ముగ్గురికి గాయాలు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 30 : మండలంలోని హీరాపూర్ గ్రామ సమీపంలో శనివారం ఆటో బోల్తాపడడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం ....మండల కేంద్రం నుంచి పలువురు పని నిమిత్తం ధనోరా(బీ)గ్రామానికి ఆటోలో వెళ్తున్నారు. హీరాపూర్ గ్రామ సమీపంలో రోడ్డుపై కుక్కలు రావడంతో తప్పించబోయి ప్రమాదవశాత్తుగా ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తోపాటు మిథున్, తారక్, సురేశ్‌కు తీవ్ర గాయాలు కాగా ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించారు.